# <u>నేపాల్ లో పరిస్థితి పై ప్రకటన</u>

సెప్టెంబర్ 20, 2015

నేపాల్ లో రాజ్యాంగ తయారీ ప్రక్రియ జరుగుతున్నంత కాలమూ, ఒక ఫెడరల్, ప్రజాస్వామ్య, గణతంత్ర మరియు అందరినీ కలుపుకొనే తత్వమున్న రాజ్యాంగము ను భారత్ సమర్ధించింది. నేపాల్ లో ఈ రోజు రాజ్యాంగాన్ని శాసనబద్ధం చేస్తున్నారని మేము గమనిస్తున్నాము.

ఆ దేశములో భారత్ సరిహద్దు దగ్గరలో వున్న అనేక ప్రాంతాలలో హింస కొనసాగుతున్న పరిస్థితులు మాకు ఆందోళన కలిగిస్తున్నాయి. కాఠ్మండు లోని మా రాయబారి నేపాల్ ప్రధాన మంత్రి తో ఈ విషయమై మాట్లాడారు. ఏ విషయాలపై అభిప్రాయ భేదాలు వున్నాయో వాటిని, హింస మరియు బెదిరింపులు లేని వాతావరణములో, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని మరియు అందరి స్వీకారం మరియు విశాల ఆధారిత విధానములో అధికారాన్ని సంస్థాగతం చేయాలని మేము కోరుతున్నాము. ఇలా చేయడం వలన నేపాల్ లో సామరస్యము, వికాసం మరియు అభివృద్ధి కి పునాది పడుతుంది.

నేపాల్ ప్రజలకు మా శుభాకాంక్షలు అందిస్తున్నాము.

న్యూ ఢిల్లీ
సెప్టెంబర్ 20, 2015